# ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్
## (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ట్రస్ట్)

**శ్రీ కే.ధనంజయ రెడ్డి, ఐఏఎస్**
ముఖ్య కార్య నిర్వహణాధికారి.

**శ్రీ ఐ.వెంకటేశ్వరరావు**
అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్
చెన్నుపాటిభవన్, పాలపర్తివారి వీధి
రాఘవయ్య వద్ద, విజయవాడ-2

**లేఖ నం.6380/ఇహెచ్ఎస్/2013** **తేది:10.12.2013**

**ఆర్యా !**

**విషయం :** ఉద్యోగుల ఆరోగ్య పథకం - కొన్ని అంశాలపై సందేహాలు - వాటిపై వివరణ
**సూచిక :** మీ లేఖ నం.146/2003; తేది.04.12.2013.

***

పై సూచికలోని లేఖలో మీరు వెలిబుచ్చిన సందేహాలకు సమాధానాలను ఇందువెంట జత చేయడమైనది. ఉద్యోగుల ఆరోగ్య పథకంకు సంబంధించిన సైట్ (www.ehf.gov.in) లోని 'తరచు అడిగే ప్రశ్నలు' అనే శీర్షికలో ఈ సమాధానాలను అందరి ఉపయోగార్థమై ఉంచడం కూడా జరుగుతుంది.

భవదీయ
**ధనంజయ**
ముఖ్యకార్యనిర్వహణాధికారి

**ప్రతులు :**
వైద్య ఆరోగ్య, కుటుంబ శాఖ ముఖ్యకార్యదర్శి గారికి, 'ఎల్' బ్లాక్, ఆంధ్రప్రదేశ్ సచివాలయం, హైదరాబాద్.
జనరల్ మేనేజర్, (ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్), ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ (అవసరమైన చర్య నిమిత్తం).

## తరచుగా అడిగే ప్రశ్నలకు జవాబులు

| క్ర.సం. | ప్రశ్న | జవాబు |
|---|---|---|
| 1. | భార్య / భర్తలు ఉద్యోగస్తులైనప్పుడు, ఒకరు ప్రీమియం చెల్లిస్తే సరిపోతుందని ఉత్తర్వులలో వున్నది. కాని ఇద్దరి తల్లిదండ్రులను ఆధారితులుగా దరఖాస్తులో పొందుపరిచే అవకాశమున్నదా? 104 టోల్ నెంబర్ వారు మాత్రము ఇద్దరి తల్లిదండ్రులకు ఆధారితులుగా పేర్కొన్నవచ్చునని చెప్పారు. | దంపతులిద్దరూ ఉద్యోగులు / పెన్షనర్లు ఐన పక్షంలో ఒక్కరే ఎన్రోలై ప్రీమియం చెల్లిస్తారు. రెండవ వారు ఎన్రోల్ ఐన వారికి ఆధారితులవుతారు. వారిలో ఎవరు ఎన్రోల్ చేసుకొని ప్రీమియం చెల్లిస్తున్నారో వారి తల్లి తండ్రులను మాత్రమే (వారిపై జీవనభృతికి ఆధార పడియున్న పక్షంలో) ఆధారితులుగా దరఖాస్తులో పొందుపరిచే అవకాశమున్నది. |

| | | |
|---|---|---|
| 2. | కొందరు ఉద్యోగుల తల్లి లేదా తండ్రికి రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్డు యున్నది. కొందరికి తెల్ల రేషన్ కార్డు యున్నది. మరికొందరికి వృద్ధాప్య పెన్షన్ వస్తుంది. ఇటువంటి వారిని ఆధారితులుగా హెల్త్‌కార్డులో చేర్చవచ్చునా? లేదా? | ప్రభుత్వం ద్వారా అమలు చేయబడుతున్న పథకాలకింద (రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్డు, తెల్లరేషన్ కార్డు, వృద్ధాప్య పెన్షన్) లబ్ది పొందుతున్న వారిని ఆధారితులుగా చేర్చరాదు. |
| 3. | కొంతమంది ఉద్యోగుల తల్లిదండ్రులకు మైనరు పిల్లలున్నారు. వీరికి ప్రత్యేకంగా రేషన్‌కార్డు యుంటుంది. ఇటువంటి తల్లిదండ్రులకు ఆధారితులుగా చేర్చుకోవచ్చునా? | ఉద్యోగుల తల్లిదండ్రుల మైనరు పిల్లలను (అనగా ఉద్యోగి తమ్ముళ్ళు చెల్లెళ్ళు) ఆధారితులుగా చేర్చరాదు. |
| 4. | భార్యా భర్తలలో ఒకరి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి రెండవ వారు ఆర్‌టిసి / కేంద్ర ప్రభుత్వ / బ్యాంకు / జీవిత భీమ ఉద్యోగిగా ఉంటారు. ఇటువంటి వారిని హెల్త్‌కార్డులో చేర్చవచ్చునా? | భార్య భర్తలలో ఒకరు ఆర్‌టిసి / కేంద్ర ప్రభుత్వ / బ్యాంకు / జీవిత భీమా ఉద్యోగిగా 'ఆరోగ్య సేవలు' పొందుచున్న పక్షంలో వారిని ఆధారితులుగా చేర్చరాదు. వారిని 'రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య పథకంలో చేర్చాలనుకుంటే వారుపై పథకాల పరిధి నుండి వైతోలగినట్లు లిఖిత పూర్వక హామీ పత్రం జత చేయాలి. |
| 5. | మన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు సరిహద్దు ప్రాంతంలో పనిచేసేవారు ఇతర రాష్ట్రాల పట్టణాలలో నివాసం వుంటున్నారు వారి అడ్రసు పేర్కొనుటకు సాఫ్ట్‌వేర్‌లో ఇతర రాష్ట్రాల లోని పట్టణాల పేర్లు రావటం లేదు. ఏమి చేయాలి? | రాష్ట్రాలను ఎంచుకొనే సదుపాయాన్ని ఆప్లికేషన్‌లో పొందుపరచడానికి చర్యలు తీసుకోబడుతున్నాయి. ఇతర రాష్ట్రాలలో ఉన్న లబ్దిదారులు తామున్న రాష్ట్రాన్ని ఎంచుకొని తమ చిరునామా పొందు పరచుకోవచ్చును. ఒక వారం సమయం లో పై సదుపాయం కల్పించబడుతుంది. |
| 6. | ఉద్యోగస్తులు దరఖాస్తులను ఆన్‌లైన్ చేయుటకు చివరి తేదీ ఏది? ఏ నెల నుండి ప్రీమియం జీతాల నుండి మినహాయింపు చేస్తారు? | ఉద్యోగులు / పెన్షనర్లు ఆన్‌లైన్ దరఖాస్తులు సమర్పించుకోడానికి చివరి తేదీ ఏదీ లేదు. అందరు ఉద్యోగులు / పెన్షనర్లు నమోదయ్యే వరకు కొనసాగే ప్రక్రియ. అయితే 04.12.2013 తేదీన పత్రికా ప్రకటన ద్వారా ప్రభుత్వ ప్రధానకార్యదర్శి గారు తెలియజేసినట్లుగా ప్రస్తుతం అమలులో ఉన్న వైద్య ఖర్చుల రీయింబర్స్‌మెంట్ 2014 జనవరి 1 నుండి రద్దవుతుంది. మరియు ఉద్యోగుల / పెన్షనర్ల జనవరి నెల వేతనాలు / పింఛన్ల నుండి ప్రీమియం |

| | | |
|---|---|---|
| | | వసూళ్ళు ప్రారంభమవుతాయి. కావున పదవిలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు / పెన్షనర్లు 31.12.2013లోగా ఎన్రోల్ అవడం శ్రేయస్కరం. |
| 7. | ఉద్యోగస్తుల ఆరోగ్య పథకం దరఖాస్తులను | సందేహాల నివృత్తికొరకు www.ehf.gov.in వెబ్‌సైట్‌లోని 'తరచుగా అడిగే ప్రశ్నలకు సమాధానాలు' చూడండి. అందులో మీరు అడగదలచిన విషయాలకు సంబంధించిన సమాచారం లేకుంటే, మీరు 104 సేవా కేంద్రాన్ని సంప్రదించవచ్చును అంతేగాక, పై వెబ్‌సైట్‌లో క్రింద వరుసలో ఉన్న 'సంప్రదించండి' అనే 'ట్యాబు' నొక్కితే అందులో 'కాంట్రాక్ట్ అజ్' అనే విండో ఓపెన్ అవుతుంది. అందులో ఇవ్వబడిన వ్యక్తులను ఫోన్ / మెయిల్ ద్వారా సంప్రదించవచ్చును. |
| 8. | కొంతమంది డ్రాయింగ్ అధికారుల పరిధిలోని ఉద్యోగ వివరాలు వెబ్‌సైట్‌లో లేనప్పుడు అట్టి వివరాలను ఎవరు అప్‌లోడ్ చేస్తారు. | ప్రతి డిపార్టుమెంట్ యొక్క శాఖది పతులు తమ తమ శాఖలలోని మంజూరైన మొత్తం పోస్టుల వివరాలు మరియు ఒక్కొక్క డ్రాయింగ్ ఆఫీసరు పరిధిలోని పోస్టుల వివరాలు టేబుల్స్ 1 మరియు 5లలో ఇచ్చారు / ఇస్తున్నారు. ఏవైన పోస్టులు పొందపరచబడకపోతే, సంబంధిత శాఖాధిపతి ద్వారా అట్టి వివరాలు పంపే ఏర్పాటు చేసుకోవాలి. |
| 9. | మెడికల్ రీయింబర్స్‌మెంట్ స్కీం ఎప్పటి దాకా అమల్లో వుంటుంది? 6 నెలల దాకా ఉండాల నేది మా అభిప్రాయం ఎన్రోల్‌మెంట్ ఆలస్యం అవుతున్నందున ఈ హెచ్‌ఎస్ ప్రారంభం అ సమాంతరంగా ఎంఆర్ కూడా వుండాలి. | 04.12.2013 తేదీన పత్రికా ప్రకటన ద్వారా ప్రభుత్వ ప్రధానకార్యదర్శిగారు తెలియజేసినట్లుగా ప్రస్తుతం అమలులో ఉన్న వైద్య ఖర్చుల రీయింబర్స్‌మెంట్ 2014 జనవరి 1 నుండి రద్దువుతుంది. మరియు ఉద్యోగుల / పెన్షనర్ల జనవరి నెల వేతనాలు / పింఛన్ల నుండి ప్రీమియం వసూళ్లు ప్రారంభమవుతాయి. కావున పదవిలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు / పెన్షనర్లు 31.12.2013లోగా ఎన్రోల్ అవడం శ్రేయస్కరం. |